నేడు భువనగిరి ఖిలా అభివృద్ధి పనులు ప్రారంభం

● వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

భువనగిరి అర్బన్, మార్చి 6 : భువనగిరి ఖిలా అభివృద్ధికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్వదేశీదర్శన్ 2.0 పథకం కింద మంజూరైన రూ.69 కోట్లతో మొదటి విడుత పనులను గురువారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా అడ్మినిస్ట్రేషన్ విభాగం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో ఎల్‌సీడీ ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేశారు.

కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, పర్యాటకులు హాజరుకానున్నారు. కార్యక్రమ ఏర్పాట్ల నిమిత్తం రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ మౌతోషి నాస్కర్, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, డిప్యూటీ మేనేజర్ జీవి నేత్ర, జిల్లా టూరిజం అధికారితో కలిసి కలెక్టర్, ఎల్‌అండ్‌టీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారని జిల్లా టూరిజం అధికారి ధనంజనేయలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజాపేట : రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి, పక్కన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రైతులకు ఆధునిక సేవల కోసమే రైతు నేస్తం

● రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రాజాపేట, మార్చి 6 : రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సాంకేతిక పరిజ్ఞాన సేవలు అందించేందుకే ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారీగా వేసుకునే పంటలతో పాటు ఎరువుల వాడకం, భూమి సాంద్రత, పంటల వివరాలు తెలుసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మావతి, ఏఓ మాధవి, ఎంపీడీఓ నాగవేణి, తాసీల్దార్ దామోదర్, నాయకులు గొటె లక్ష్మణ్, ఐరేని నవీన్‌కుమార్, ఆడెపు శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

రైతులకు వరం రైతు నేస్తం : కలెక్టర్

వలిగొండ : రైతు నేస్తం రైతుల పాలిట వరమని, ప్రయోగాత్మక పంటల సాగుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ హనుమంతు కె.జండగే అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తంతో రైతు వేదికలను అనుసంధానం చేసే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించే కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు నేస్తం ద్వారా వ్యవసాయ అధికారులతోపాటు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు రైతులకు ఉపయోగపడుతాయన్నారు. పంటల మార్పిడి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, ఆధునిక పద్ధతుల్లో పండించే పంటల వివరాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, డీఏఓ అనూరాధ, ఏడీఏ దేవ్‌సింగ్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ అజాజ్ అలీఖాన్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు ఆధునిక, సాంకేతిక వ్యవసాయ విధానాలపై పలు సూచనలు చేశారు. పంటల రక్షణ, వ్యవసాయంలో పాటించాల్సిన మెళకువలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్లు, ఏఓలు లావణ్య, స్వప్న, అరుణ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

వలిగొండ : రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతు కె.జండగే

శివలింగాల ప్రతిష్ఠలో భాగంగా పూజలు చేస్తున్న రమణానంద మహర్షి

లోక కల్యాణార్థమే శివలింగాల ప్రతిష్ఠ

● సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 6 : లోక కల్యాణార్థమే శివలింగాలు, దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ చేపట్టినట్లు సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన 30 దేవతా విగ్రహాలు, 45 తాంత్రిక సిద్ధ గురువులు, 80 విగ్రహాల ప్రతిష్ఠ, హోమాది కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు దేవతా విగ్రహాలు, శివలింగాల ప్రతిష్ఠాపన విశేషాలను వివరించారు. అనంతరం ధూప, దీప, నైవేద్యాలను సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థమే మత్స్యగిరి కొండకు బస్సు

● ఆలయ ఈఓ మోహన్‌బాబు

బస్సుకు స్వాగతం పలుకుతున్న అర్చకులు, సిబ్బంది

వలిగొండ, మార్చి 6 : మండలంలోని వెంకటాపురం పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వేములకొండపైకి యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుంచి భక్తుల సౌకర్యార్థం బస్సును ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ మోహన్‌బాబు బుధవారం తెలిపారు. బస్సు వేళలు ఉదయం 8.10 గంటలకు సికింద్రాబాద్ పికెట్ నుంచి ప్రారంభమై తార్నాక, ఉప్పల్, ఘట్కేసర్, బీబీనగర్, భువనగిరి, వలిగొండ మీదుగా మత్స్యగిరిగుట్ట పైకి చేరుకొని 11.40 గంటలకు అక్కడ బయల్దేరి ఉప్పల్ ఎక్స్‌రోడ్డుకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి 2.30 గంటలకు బయల్దేరి 5.10 గంటలకు మత్స్యగిరిగుట్టకు, అక్కడి నుంచి 5.30 గంటలకు బయల్దేరి రాత్రి 7.10 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా బస్సు కొండపైకి చేరుకోగానే ఆలయ అర్చకులు పూజలు చేసి బస్సుకు స్వాగతం పలికారు. బస్సు సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

ఉచిత ఎల్ ఆర్ఎస్ అమలు చేసే వరకు ఉద్యమం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

● భువనగిరి, ఆలేరులో పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు



భువనగిరి అర్బన్ : ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి అర్బన్, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఎల్ఆర్ఎస్ అమలు చేసేంతవరకు ఉద్యమిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు రుసుం చెల్లించాలనడంపై బీఆర్ఎస్ నాయకులు బుధవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి మండడి ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కంచర్ల మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని, అధికారంలోకి రాగానే రుసుం విధించాలని చూస్తుందని, ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయకపోతే మరిన్ని ఉద్యమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, జడ్పీటీసీ బీరు మల్లయ్య, చింతల కిష్టయ్య, పట్టణ, మండలాధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాశ్‌గౌడ్, మండల నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, సూరపల్లి రమేశ్, తాడెం రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆలేరులో నిరసన..

యాదగిరిగుట్ట : ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో చేపట్టిన ధర్నా దద్దరిల్లింది. 421 తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు నెలలకే మాట మార్చిందని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఒక్కపైసా ఖర్చు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. హామీలను అమలుపర్చకపోగా పేదల నుంచి డబ్బులు దండుకుంటే ఊరుకునేది లేదన్నారు. అనంతరం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జడ్పీటీసీలు పల్లా వెంకట్‌రెడ్డి, చామకూర గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : బాధితులకు ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

ఎల్ ఓసీల అందజేత

వలిగొండ/భూదాన్‌పోచంపల్లి, మార్చి 6 : వలిగొండ మండలం రెడ్లరేపాకకు చెందిన జువ్వగాని రాములుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి వైద్య సాయం కోసం సీఎం సహాయ నిధి నుంచి ద్వారా మంజూరైన రూ.1.50 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి భువనగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే భూదాన్‌పోచంపల్లి మండలం మామిళ్ల గూడేనికి పలసమోని లావణ్యకు రూ.1.50లక్షల ఎల్ఓసీని అందజేశారు. కార్యక్రమాల్లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షుడు మధుసూదన్, లింగయ్య, శంకర్‌గౌడ్, సుమన్‌గౌడ్, ధనుంజయ్యగౌడ్, మల్లేశ్‌యాదవ్, మోహన్‌రెడ్డి, బాలు పాల్గొన్నారు.

మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలి

భువనగిరి అర్బన్ : రంజాన్ మాసం ప్రారంభంకానున్న సందర్భంగా పట్టణంలోని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లింలు మసీదుల వద్ద కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

వెంకటేశ్వరుడి పూర్ణ ప్రతిష్ఠకు రండి

● మాజీ మంత్రి కేటీఆర్‌కు రెయిన్‌బో డెవలపర్స్ ఆహ్వానం

కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

రాజాపేట, మార్చి 6 : మండలంలోని రేణికుంట శివారులో రెయిన్‌బో డెవలపర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంకల్పసిద్ధి వెంకటేశ్వరాలయ పూర్ణ ప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 12 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. కాగా, 17న మహా సంప్రోక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆలయ నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తలు మాజీ మంత్రి కేటీఆర్‌కు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆత్మకూరు(ఎం), మార్చి 6 : ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీటీసీ యాస కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినిలు ధైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వసతి గృహం అధికారి రాజాలుబాయి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), మార్చి 6 : మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి స్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడు కుటుంబాన్ని ఆదుకునేందుకు బుధవారం దాతలు రూ.51వేలను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఎంపీటీసీ యాస కవిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, సత్యనారాయణ, ఏలేందర్, సత్తయ్య, మత్స్యగిరి పాల్గొన్నారు.

వైద్య శిబిరం

బొమ్మలరామారం, మార్చి 6 : మండలంలోని కాండ్లకుంటతండాలో బుధవారం రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చల్లా జయశ్రీ, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

వంటగది ప్రారంభం

బొమ్మలరామారం, మార్చి 6 : మండలంలోని సోమాజీపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పెరికల ఆదినారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు పెరికల అరుణ్‌కుమార్ అందించిన రూ.లక్ష సాయంతో నిర్మించిన పాఠశాల వంటగదిని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఎంఈఓ కృష్ణ, జీహెచ్ఎం ఉపేంద్ర, మాజీ ఉప సర్పంచ్ చందర్‌నాయక్ పాల్గొన్నారు.

జీ-20 లోగోతో కూడిన చేనేత వస్త్రాన్ని బహుకరిస్తున్న రమేశ్

చేనేత కార్మికులను ఆదుకోవాలి

● టై అండ్ డై అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రమేశ్

భూదాన్‌పోచంపల్లి, మార్చి 6 : కేంద్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని పరిరక్షించి కార్మికులను, వ్యాపారులను ఆదుకోవాలని టై అండ్ డై అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తడక రమేశ్ కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి జీ-20 లోగోతో కూడిన చేనేత వస్త్రాన్ని బహూకరించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో దేశంలోని వస్త్ర కళాకారులు, ఉత్పత్తిదారులతో కేంద్ర చేనేత శాఖ మంత్రి, సహాయ మంత్రి వందన జోషి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 392 గ్రామాల్లో చేనేత కార్మికులు వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంట్రాక్ట్ అయ్యారు. భూదాన్‌పోచంపల్లి నుంచి తడక రమేశ్, కొయ్యలగూడెం నుంచి వర్కల విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో 150 మంది మహిళలకు పని కల్పిస్తున్నట్లు తెలిపారు.

అన్నప్రసాద భవనం ప్రారంభం

బీబీనగర్, మార్చి 6 : మండలంలోని వెంకిర్యాలలో గల లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద భవనాన్ని ప్రారంభించినట్టు ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీపద్మావతి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి విరాళం అందజేసిన లింగ ఉషారాణి -శ్రీనివాసరావు దంపతులను సన్మానించారు. శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్, రమేశ్, రాజేశ్వర్, అర్చకులు పాల్గొన్నారు.

రుణాల చెక్కులు అందజేస్తున్న ఏపీజీవీబీ చైర్మన్ ప్రతాపరెడ్డి

చేనేత కార్మికులకు బ్యాంకు రుణాల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి, మార్చి 6 : దేశంలోని గ్రామీణ బ్యాంకుల్లో ఏపీజీవీబీ నంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంకు చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రాఘవేంద్ర హోటల్ బాంక్వెట్ హాల్‌లో 75 మందికి రూ.1.50 కోట్ల రుణాల చెక్కులను చేనేత కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ బ్యాంకు 79 లక్షల మంది ఖాతాదారులతో 7,500 గ్రామాల్లో విస్తృత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకొని ఆపదలో లబ్ధి పొందాలని సూచించారు. తక్కువ వడ్డీతో విదేశాల్లో చదివే విద్యార్థులకు విద్యా రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు మంగళపల్లి రాజారమేశ్, తాటి నర్సింహ, బోడ దయానంద్, భోగ బాలయ్య, భువనగిరి రీజినల్ మేనేజర్ సమత, స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ కిరణ్ సింహ, ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్‌కుమార్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల, బీఆర్ఎస్ నాయకురాలు స్రవంతి

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 6 : ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. బుధవారం నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి పూజలు చేశారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, దేవాలయ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి పాలకూర్ల సతీశ్, నాయకులు శివరాత్రి కవితాసాగర్, గడ్డం మురళీధర్‌రెడ్డి, జక్కిడి ధన్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రంగారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

రంగారెడ్డికి సునీతామహేందర్‌రెడ్డి పరామర్శ

ఆత్మకూరు(ఎం), మార్చి 6 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ యాస రంగారెడ్డి తల్లి అండమ్మ రెండు రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం రంగారెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఆమె వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు కోరె భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ కవిత, నాతి రాజు, ప్రభాకర్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కోలాటం వేస్తున్న చిన్నారులు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

బొమ్మలరామారం, మార్చి 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, రాష్ట్ర మానిటరింగ్ అధికారి ఉపేందర్‌రావు, జిల్లా సెక్టోరియల్ అధికారులు శ్రీహరి అయ్యంగార్, పెసరు లింగారెడ్డి, జీహెచ్ఎం వరలక్ష్మి, నోడల్ అధికారి రోజారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో గృహజ్యోతి దరఖాస్తులు అందజేస్తున్న ప్రజలు

ఆలేరులో గందరగోళంగా గృహజ్యోతి

ఆలేరు రూరల్, మార్చి 6 : ఆలేరు మండలంలో గృహజ్యోతి పథకం గందరగోళాన్ని సృష్టించింది. అర్హులందరికీ జీరో బిల్లులు రాకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు రానివారు బుధవారం ఆలేరు మండల పరిషత్ కార్యాయలంలో తిరిగి దరఖాస్తులు అందజేశారు. మండలంలో 6,908 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా ఇప్పటి వరకు వాటిలో సగం మందికి మాత్రమే జీరో బిల్లులు అందాయి. రేషన్‌కార్డులు లేనివారంతా తమ పరిస్థితి ఏమిటని అయోమయంలో పడ్డారు.

సమస్య గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలకు అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

-మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, మార్చి 6 : ప్రతి ఒక్కరూ సేవ దృక్పథం అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాదీఖానాలో అయాన్స్ భార్గవ్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు బోదుల మురళి, అప్పిడి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 6 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో చౌటుప్పల్, నార్కట్‌పల్లి, చిట్యాల బస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్లకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక బాలాజీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఆనంద్‌రావు, రామచంద్రం, శ్రీనివాస్, యాదయ్య, శ్రీను, దాత కృష్ణారాంచౌదరి పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

- మేనేజర్ రవీందర్‌కుమార్

రామన్నపేట, మార్చి 6 : సహకార బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి రైతు వేదికలో బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సహకార బ్యాంక్‌లో ఏటీఎం, యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయని, తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, బ్యాంక్ సూపర్‌వైజర్ సాంబయ్య పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

బీబీనగర్, మార్చి 6 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు లింగవివక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ.. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మహిళలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు 100, 181 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కరుణ, నాగమణి, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆయా సంతోష పాల్గొన్నారు.

రాజాపేటకు రూ.70లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు

రాజాపేట, మార్చి 6 : మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి కోసం ప్రభుత్వం స్పెషల్ డెవలమెంట్ నిధుల కింద రూ.22.70 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ